## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :అదనపు కలెక్టర్ నగేష్



**హవేళీ ఘనపూర్, జూలై 27, ప్రభాతవార్త:** భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ఆదివారం హవేళీఘనపూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగావాగు పొంగి పొర్లుతుంది.. రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు. ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## కలాం దేశానికి చేసిన సేవలు మరువ లేనివి



**గజ్వేల్ టౌన్, జూలై27, ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం రోజున మాజీ రాష్ట్రపతి, భారత రత్న మిస్సెల్ మ్యాన్‌గా పేరు పొందిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని గజ్వేల్ పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ సర్దార్‌ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, గాలిపెల్లి శ్రీనివాస్, నక్క రేగొండ, మల్లారెడ్డి , సురేష్, ఇక్బాల్, కొండల్‌రెడ్డి, వహిద్, జహంగీర్, శేఖర్, నందకిశోర్, ఉపేందర్, గణేష్, రమేష్, సమీర్, అఫ్రోజ్, శ్రీవణ్, కన్నాయాదవ్, నరేష్‌గౌడ్, పాష, హస్సెన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పర్యాటక క్షేత్రాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే..**

**పాపన్నపేట, జూలై 27, ప్రభాతవార్త :** మెదక్ జిల్లాలో ఉన్న నాలుగు పర్యటక కేంద్రాలకు కాటేజెస్ నిర్మించాలని కోరుతూ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. మెదక్ నియోజకవర్గంలో నాలుగు పర్యాటక కేంద్రాలకు సంబంధించినటువంటి వచ్చే టూరిస్ట్ ల కొరకు కాటేజెస్ నిర్మించాలన్నారు. ఇది పబ్లిక్. ప్రైవేటు పార్ట్నర్ షిప్ టూరిజం ప్యాకేజీలో వీటిని చేర్చవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. అతి పెద్ద పుణ్యక్షేత్రము, ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం కు 25 కాటేజెస్, మెదక్ ఖిల్లాకు కావలసిన వసతులు సమకూర్చమని దాంతోపాటు మెదక్ సీఎస్ఐచర్చి ప్రాంగణంలో వచ్చేటువంటి టూరిస్టులకు. భక్తులకు సౌకర్యార్థమై10 కాటేజెస్ నిర్మించాలన్నారు. పోచారం వైల్డ్ లైఫ్ బోర్డ్సెంచరీలో పర్యాటకుల కొరకు ఆరు కాటేజీలు నిర్మించవలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు..

## సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి**



**హుస్నాబాద్ టౌన్/ అక్కన్నపేట, జూలై 27, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రాకపోవడంతో తనకు ఉన్న రెండెకరాల పొలాన్ని అమ్ముకుని ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో నివాసం ఉంటున్న అక్కన్నపేట మండలంలోని మైసమ్మవాగు తండా మాజీ సర్పంచ్ చందబోయిన లావణ్యకుమార్‌ల కుటుంబాన్ని పార్టీ శ్రేణులతో కలిసి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారి పరిస్థితిని అడిగి తెలుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వారికి రావాల్సిన బిల్లులు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, నాయకులు రవికుమార్, ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్‌నాయక్, సంతోష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**సిద్దిపేట, జూలై27, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని డిఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్ అన్నారు. ఆదివారంరోజున కలాకుంట్ల కాలనీ బస్తీ దావాఖానాను ఆయన అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలోనిర్వహిస్తున్నవివిధ కార్యక్రమాలతోపాటు, రిజిస్టార్‌లను వారుప్రత్యేకంగాపరిశీలించారు. అనంతరం ఫార్మసీలో అందుబాటులోఉన్నమందులను పరిశీలించి అత్యవసరమైన సమయంలో ఉపయోగించే మందులుఆసుపత్రిలోఎప్పుడుఅందుబాటులోఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఆరోగ్యసిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రతీ ఇంటికి తిరుగుతూ అందరి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. జ్వరంతో ఆసుపత్రులకు వచ్చే ప్రతీ రోగికి కావాల్సిన రక్త పరీక్షలకు రక్తం సేకరించి హబ్‌కు పంపిచాలని రిపోర్టుల ఆదారంగా వారికి వైద్యం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాదుల నివారణలో భాగంగా ప్రతీ మంగళ, శుక్రవారాలు డ్రైడే పాటించాలన్నారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని హాస్టల్‌లను సిబ్బంది ఎప్పటికప్పుడు సందర్శించాలని వారికి వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన తర్వాత చేతులు శుభ్రంగాకడుక్కోవాలనివివరించారు. మాతశిశుసంరక్షణ కార్యక్రమంలోభాగంగా 12 వారాల లోపుప్రతీగర్భిణీస్త్రీ పేరునునమోదు చేసుకోవాలని, గర్భిణిలుప్రసవంఅయిన42రోజులలోపల సంబవించే ఆరోగ్యసమస్యలనువారికివివరించాలన్నారు. డిఎంహెచ్‌వోవెంట వైద్యాధికారివి పిన్‌తో పాటు ఆరోగ్యసిబ్బంది ఉన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం

**నర్సాపూర్ జూలై 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా ఆదేవాల మేరకు ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు నర్సాపూర్ మండల పరిధిలోని మంతూర్ కాజిపేట్ శివంపేట మండలంలోని చెంది, గూడూరుగ్రామాలలో వవనమహోత్సవాన్ని నిర్వహించి ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో మంతుర్ కాజీపేట గ్రామంలో ఈత మొక్కలునాటే కార్యక్రమాన్నినిర్వహించి చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేవామన్నారు. అంతేగాక శివంపేట మండలం చెంది గూడూరు గ్రామాలలో ఎక్సైజ్ సిబ్బందిచే కల్లు దుకాణాలను తనిఖీ చేసి కల్లు శాంపిల్స్ సేకరించామని ఆయన తెలిపారు. ఈ కల్లులో డైజోఫామ్ సిహెచ్ వంటి మత్తుపదార్థాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలితే అట్టి దుకాణాలపై చట్టరీత్యాచర్యల తీసుకుంటామని లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. గంజాయిరవాణా చేసినట్లైతే అక్రమంగా విక్రయించినట్లయితేకఠినచర్యలు తీసుకుని కేసుల నమోదు చేస్తామని నర్సాపూర్ ఎక్సైజ్‌సీఐగులాంముస్తఫా హెచ్చరించారు. నర్సాపూర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గంజాయిమత్తు పదార్థాలు రవాణా కాకుండా గట్టి నిఘా వేశామనితెలిపారు. సిబ్బందిచే రూట్‌వాచ్‌చేసివాహనాలనుతనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా గంజాయి మత్తు పదార్థాలు రవాణా చేసినట్లువిక్రయిస్తున్నట్లు తెలిస్తే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందివ్వాలని కోరారు. ఈ సమాచారమిచ్చిన వారి పేర్లను గోప్యంగాఉంచుతామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాల రవాణాపై గట్టి నిఘా వేసి తనిఖీలు చేపడుతున్నట్లు ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా తెలిపారు. ఎక్సైజ్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు

# ఆడబిడ్డల కళ్లల్లో సంతోషం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొన్నం ప్రభాకర్



మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్/ కోహెడ/ అక్కన్నపేట, జూలై 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఆడబిడ్డల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని పోతారం (ఎస్) శివారులోని శుభం గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసిమండలంలోనూతనంగామంజూరైన రేషన్‌కార్డులతో పాటు కళ్యాణలక్ష్మీ,సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గడిచిన పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క సిద్దిపేట జిల్లాకే 26వేల నూతన రేషన్‌కార్డులు మంజూరు చేసిందని, హుస్నాబాద్ మండలానికి వస్తే 1279 మందితో పాటు పాత రేషన్‌కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చిన వారికి 1882మందితో మొత్తం 5600ల మందికి రేషన్‌కార్డులు ఇచ్చామని, రేషన్ కార్డు కలిగిన ప్రతీ లబ్దిదారునికి ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. హుస్నాబాద్ మండలానికి గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లుకూడా కేటాయించలేకపోయారని ఇందిరమ్మ పథకం ద్వార మండలానికి 310 ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని వచ్చే మూడేళ్లలో ఇంకా ఇండ్లు ఇవ్వబోతున్నామన్నారు. ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు వారికి ఉచిత బస్‌తో పాటు 200 యూనిట్ల కరెంట్, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటిన్‌లు, అమ్మఆదర్శ పాఠశాలల కమిటీలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలోఅనారోగ్యంతోబాదపడే వారి ప్రాణాలకు కాపాడాల్సినబాద్యతతనదేఅని, వారికోసం హైదరాబాద్‌లో ప్రత్యేక మనిషిని కేటాయించినట్లు వివరించారు. చికిత్స పొంది ఖర్చులను ధరఖాస్తు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి డబ్బులు తిరగి ఇస్తున్నామన్నారు. ప్రాంత ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాద్యత తీసుకుని ప్లాష్టిక్ వల్ల జరిగే అనర్థాలు ప్రజలకు జరగవద్దని, తన తండ్రిపేరుమీద ప్రతీమహిళా సంఘానికిస్టీల్‌బ్యాంకులుమంజూరుచేశామని, ప్రతీగ్రామంలో పట్టణంలో, మండల కేంద్రాలలో ఎక్కడ ఎలాంటి కార్యక్రమం జరిగినా ఈస్టీల్ బ్యాంకులు వాడాలి తప్పితే ప్లాస్టిక్ ప్లేట్లు , పేపర్ ప్లేట్లు వాడవద్దన్నారు. ఒక వే అలా వాడితే మొదటి తప్పుకు రూ1ఫైన్ వేయడం జరుగుతుందని, తర్వాతఫైన్‌పెంచడం జరుగుతుందన్నారు .అంతక ముందు కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తర్వాత ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు నాణ్యతతో, త్వరగా నిర్మించుకోవాలన్నారు. నూతన రేషన్‌కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు జాతీయ రహదారి పక్కన వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, పిఎసిఎస్ చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, స్థానిక ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్‌లతో పాటు తహసీల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోహెడలో...

కోహెడ మండలంలోని తంగలపల్లి క్రాస్ నుండి కూరెళ్ల వరకు 155లక్షల వ్యయంతో నిర్మించే బిటి రోడ్డు పనులను ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ హైమావతితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కోహెడ మండలకేంద్రంలో రైతు వేదికలో మండలానికి చెందిన రేషన్‌కార్డులు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరైన లబ్దిదారులకు రేషన్‌కార్డులతో పాటు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలనే మండలంలోని 39 మహిళా సంఘాలకు తన తండ్రి జ్ఞాపకార్థం స్టీల్ బ్యాంక్‌లు అందించామని, ఇక ప్లాస్టిక్‌ను మండల ప్రజలు వినియోగించవద్దన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకరేషన్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోహెడ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 1996 నూతన రేషన్‌కార్డులతో పాటు 506 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అందులో 432 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టని వారు వెంటనే మొదలు పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం 8ట్రాక్టర్‌ల ఇసుక ఉచితంగా ఇస్తుందని, మొరంకావాలన్నవారుఅధికారులఅనుమతితో తీసుకోవచ్చన్నారు. గ్రామాలలో ప్రజలు ప్రభుత్వ పాఠశాలలోనే వారి పిల్లలను చదివించాలని ప్రయివేట్ బస్సులు గ్రామాలలో కనిపించకుండా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోదన ఉంటుందన్నారు. అనంతరం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. వన మహోత్సవంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వ స్థలాలు, చెక్‌డ్యాంలు, కాలువల వద్ద తాటి, ఈత మొక్కలు నాటాలన్నారు.

అక్కన్నపేటలో ...

మండలంలోని రైతు వేదికలో మండలానికి చెందిన లబ్దిదారులకునూతన రేషన్‌కార్డులు, కళ్యాణలక్ష్మీ చెక్కులు,సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కాటమయ్య రక్షణ కవచాలతో పాటు మహిళా సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ హైమావతితో కలిసి చెక్కులు, రేషన్‌కార్డులు, రక్షణ కవచాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 7వేల 401 రేషన్‌కార్డులు ఇచ్చామని, అంతే కాకుండా 509 మందికి ఇందిరమ్మ ఇందు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా ప్రజా సంక్షేమ పథకాలు ఆపడం లేదని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల ద్వార మహిళలు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే వడ్డీ కడుతుందన్నారు. మండల ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని మానిస్టీల్‌బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, ఆర్డీవో రాంమూర్తితో పాటు ఉన్నారు.

## వనదుర్గకు జనహారతి... పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు...



పూజలందుకుంటున్న వనదుర్గమాత

**పాపన్నపేట, జూలై27, ప్రభాతవార్త :** భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారు తల్లిగా విరాజిల్లుతున్న వనదుర్గ భవాని క్షేత్రం దుర్గమ్మకు జన హారతి పట్టారు ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షత్రం కిటకిటలాడింది. సుధీర ప్రాంతాలనుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. మ్నాజీ రా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బ్రహ్మచారి బత్తినిరాజు, నర్సింలు, మహేష్, వరుణాచారి, యాదగిరి నరేష్, దీపక్, తదితరులు ఏర్పాటు చేయగా వేదవండితులుశంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, నాగరాజు శర్మతదితరులుపూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.

## ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద నీటి సదుపాయం కల్పించండి

**కేంద్ర సహాయ మంత్రికి విన్నవించిన గౌడ సంఘం నాయకులు**



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జూలై 27, ప్రభాతవార్త**

మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద నీటి సదుపాయం కోసం ఒక బోరు మోటరును మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించడంతో సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ప్రశాంత్ గౌడ్ తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో గౌడ సంఘం నాయకలు, గౌడ కులస్తులు ఉన్నట్లు వివరించారు.

## శిథిలావస్థకు చేరుకున్న బాలుర వసతి గృహం



అద్దె భవనంలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు

**గుమ్మడిదల, జూలై, 27ప్రభాతవార్త :** శిథిలావస్థకుచేరుకున్నగుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర వెనుకబడి తరగతుల వసతిగృహం. గుమ్మడిదల మండల కేంద్రంలో హాస్టల్ భవనం సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించబడింది అది ఇప్పుడు పూర్తిగా శిథిలమై బీటలు బారింది గదులలో పేచ్చిలుడుతూన హాస్టల్ భవనం ఇట్టి వసతి గృహంలో ఎన్నో సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులు చదువుకొని ఉద్యోగాలు ఇతర శాఖలలో నియమితులయ్యారు వారి భవిష్యత్తును నిర్మించుకున్న వారు ఉన్నారు. కొన్ని సంవత్సరాల కింద నిర్మాణం చేయబడిన ఈ వసతి గృహం నేడు రేపు మాపో కూలిపోతుందన్న విధంగా తయారయ్యింది. అధికారులు ముందస్తుగా దానిని గుర్తించి విద్యార్థులను ప్రస్తుతం అద్దె భవనం భారత సంచారనిగం లిమిటెడ్ భవనంలో అద్దెకు నిర్వహిస్తున్నారు. పక్కా భవనం లేక ప్రస్తుతం ఉన్న భవనంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యను అభ్యసించలేని పరిస్థితిలో ఉన్నారు. పాఠశాలకు సుమారు కిలోమీటరు దూరంలో హాస్టల్ ఉండడంతో విద్యను అభ్యసించడానికి పాఠశాలకు వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో నిరుపేద విద్యార్థులు తమ జీవితంపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రుల ఆశయాలకు భావితరాల భవిష్యత్తుకు స్థానికంగా ఉన్న నాయకులు చొరవ తీసుకొని త్వరలో హాస్టల్ వసతిగృహము నిర్మాణం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని ఇక్కడి ప్రజలు కోరుచున్నారు. ముఖ్యంగా పటాన్ చెరువు నియోజకవర్గం లో డైనమిక్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అలాగే పేరు ప్రఖ్యాతలు గాంచిన నాయకులు ఎందరో నియోజకవర్గంలో ఉన్నారు. మారుమూల గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఇలాంటి పరిస్థితి చోటు చేసుకుంది నేటి విద్యార్థులే రేపటి భావి తరాలకు దిక్సూచిగా భావించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మండల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. వసతి గృహం నిర్వాహకుడు వార్డెన్ రవితేజను ప్రతినిధి పలకరించగా ఉన్నతాధికారులకు తమ సమస్యను నూతన భవనం నిర్మించాలని పలుమార్లు దరఖాస్తు చేసామని త్వరలో స్థానిక నాయకులతో చర్చించి నిధులు వేచించి నూతన భవనం చేపట్టే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. దీనికి స్థానిక నాయకుల సహకారం ఎంతో అవసరం అని కోరారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు చొరవ తీసుకొని జిల్లా ఉన్నతాధికారులకు సమస్య వెల్లడించి త్వరలో పక్క భవనం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.






## నిజాయితీ చాటుకున్న కండక్టర్

**టేక్మాల్ ,జూలై 27, ప్రభాతవార్త:-**

బస్సులో ప్రయాణించిన ఓ ప్రయాణికురాలు తన ఆజాగ్రత్తతో పర్స్‌ను బస్సులో మర్చిపోగా. పర్సులో ఆమె వివరాలు విధి నిర్వహణలో టిఎస్‌ఆర్టీసి సంగారెడ్డి డిపోకు చెందిన బస్ కండక్టర్ ముదిగొండ రవి ఆదివారం బొడ్మట్‌పల్లిలో తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్నారు. సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుండి లింగంపల్లి వైపు వస్తుండగా పెద్ద శంకరంపేట్ బస్టాండ్‌లో బొడ్మట్‌పల్లి వెళ్లేందుకు ప్రయాణికురాలు బస్సు ఎక్కారు. తన స్టేజ్ రావడంతో హడహుడిగా పర్సు బస్సులో మర్చిపోయింది. ఈ పర్స్ గమనించిన కండక్టర్ ముదిగొండ రవి దాన్ని తెరిచి చూశారు. అందులో వెండి ఉంగరం, 2050 రూపాయాల నగదు ఉండడంతో వివరాల కోసం పర్సులో వెతకగా ప్రయాణికురాలు కొడుకు సర్దార్ ఫోన్ నెంబర్ ఉండడంతో వారికి సమాచారం అందించారు. మళ్లీ రిటర్న్ వెళ్లే ప్రయాణంలో బొడ్మట్‌పల్లి స్టేజ్ వద్దకు ప్రయాణికురాలు, ఆమె కొడుకు రావడంతో పర్సును అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ రవిని బాధితులు, బొడ్మట్‌పల్లి గ్రామస్తులు, ప్రయాణికులు, ఆర్టీసీ అధికారులు అభినందించారు. ప్రయాణికులు పొరపాటున బస్సుల్లోనఏవైనా వస్తువులు పోగొట్టుకుంటే వేంటనే మీరు తీసుకున్న టికెట్టుపై ఉన్న హెల్ప్ నంబరుకు ఫోన్ చేసి వారి ద్వారా సంబందీత బస్సు సిబ్బంది ఫోన్ నంబర్ తెలుసుకోని తిరిగి ఆ వస్తువులను పొందేలా సంస్థ సహాయం చేస్తుందని కండక్టర్ రవిఅన్నారు. ఈసేవలనుప్రయానికులు సద్వినియోగపర్చుకోవాలన్నారు.

## మున్సిపల్ లో మన్ కీ బాత్ కార్యక్రమం



**గుమ్మడిదల జూలై 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాఅధ్యక్షురాలుగోదావరిఅంజిరెడ్డి ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల బిజెపి అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో భారత్ దేశ ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారం మన్ కీ బాత్ 124వ భాగం ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ సీనియర్ నాయకులతో కలిసి వీక్షి ంచారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్స్ మెంబర్ అంక గల సహదేవ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కౌన్సిల్ నంబర్ పలుగు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోర్చుగారి రవీందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చింతల యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, భూత్ అధ్యక్షులు కానుకుంట ముత్యాల గౌడ్, మురళి చారి, గంగా గౌడ్, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వరుణ యాగంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## వర్షాలు కురవాలని గంధంగూడలో వరుణ యాగం

**నార్సింగి, జూలై 27 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడలో భారీ వర్షాలు కురవాలని కోరుతూ వేద పండితులతో 'వరుణయాగం' నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విరివిగా వర్షాలు కురిస్తేనే జలాశాయలు నిండి, పంటలు పండుతాయన్నారు. ఈ సంవత్సరం ఆశించిన మేర వర్షాలు కురువలేదని, చెరువులు, కుంటలు అన్నీ పొంగిపొర్లేలే భారీ వర్షాలు కురువాలని వేద పండితులు యాగాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, బండ్లగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, నాయకులు భోగాల శ్రీనివాస్, తలారి పాండు, టింకురెడ్డి, నవీన్, రాంబాబు గౌడ్, గణేష్ తదితలు పాల్గొన్నారు.

## బోనాలకు సహకరించిన పెద్దలకు సన్మానం



పుర ప్రముఖులను సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

**నార్సింగి, జూలై 27 ప్రభాతవార్త:** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో బోనాల వేడుకలకు ఆర్థిక సహకారం చేసిన పుర ప్రముఖులను ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇక నుంచి బోనాల ఉత్సవ కమిటీలో సభ్యులు కావాలనుకున్నా, బాధ్యతల కోసం పోటీ పడాలనుకున్నా ఆలయ కమిటీలో రూ.5.వేలను కట్టి శాశ్వత సభ్యత్వంను పొందాల్సి ఉంటుందని, నగదును జమ చేయాలని పుర ప్రముఖులు తీర్మానించారు. ఆగస్టు 17వ తేదీన దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, శాశ్వత సభ్యత్వం పొందిన సభ్యులకు మాత్రమే నూతన కమిటీకి ఓట్లు వేసే అధికారం, బాధ్యతల స్వీకరణకు పోటీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే సభ్యులు లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఉదయం 9.గంటల నుంచి 11.గంటల వరకు సాయంత్రం 5.గంటల నుంచి 8.గంటల వరకు డబ్బులు చెల్లించి, రశీదును తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు కడారి జనార్ధన్‌రెడ్డి, పూలపల్లి రాజేందర్‌రెడ్డి, చేవెళ్ల యాదిరెడ్డి, నాగేశ్వర్‌రావ్ ముదిరాజ్, రాజిరెడ్డి, దశరత్, సంతోష్ ముదిరాజ్, టింకురెడ్డి, వెంకటేష్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముష్కి చెరువును పరిరక్షించాలి : బిఆర్ఎస్



ముష్కి చెరువును పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నార్సింగి, జూలై 27 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ముష్కి చెరువును హైడ్రా, ఇరిగేషన్, హెచ్ఎండిఎ అధికారులంతా కలిసి పరిరక్షించాలని బిఆర్ఎస్ నేత సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. ఆదివారం బిఆర్ఎస్ నాయకుల బృందం ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ముష్కి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ముష్కి చెరువులో మురుకి నీరు కలుస్తుండడం, చెరువులో ఇష్టానుసారంగా మట్టిపోసి నింపడం, అడ్డగోలుగా కట్ట కట్టడం ఇవన్నీ చూస్తుంటే వందల కోట్ల విలువ చేసే చెరువు స్థలాన్ని కబ్జా చేసే కుట్రకు తెరలేపినట్లు స్పష్టం అవుతుందని ఆరోపించారు. స్వచ్ఛంద సంస్థలకు కాకుండా ప్రభుత్వ శాఖలే ఈ చెరువును దత్తత తీసుకొని ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని, ఈ చెరువుకున్న 52 ఎకరాల భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ముందుగా 52 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ పనులు చేపట్టాలని, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని, చెరువులోకి మురికి నీరు రాకుండా పైప్‌లైన్ ద్వారా కిందికి మురికి నీటిని మళ్లించాలని కోరారు. పూర్వం బుల్కాపూర్ నాలా, భగీరథ చెరువుల నుంచి వరద నీరు ముష్కి చెరువులో కలిసేదని, ఔట్ రింగ్‌రోడ్డు, బహుళ అంతస్థుల సముదాయాలు రావడంతో బుల్కాపూర్ నాలా కుదించుకుపోయిందని, దీని ద్వారా వరద నీరు ముష్కి చెరువులోకి రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధన్‌రాజ్, నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, బాబురావ్, సుమన్, శ్రీశైలం, కిరణ్, ఆరిఫ్, సుమ నళిని, రేఖ పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఆదుకునే పార్టీ బిఆర్ఎస్ : కార్పొరేటర్

**యూసుఫ్‌గూడ, జూలై 27, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. ఆదివారం రామారావునగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నర్సింహ ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకోవడంతో ఆయన నివాసంలో కార్పొరేటర్ వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షులు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, రామ్‌రెడ్డి, ఆవుల సంజీవ్, సాంబశివ, సత్యనారాయణ యాదవ్, శ్రీనువాస్‌రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషిచేయాలి : ఎంపి ఈటల

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 27, ప్రభాతవార్త :** కూకట్‌పల్లిలోని బాలనగర్ డివిజన్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించేందుకు పార్టీ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపి ఈటల రాజేందర్



బోనాల వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



దండుమారెమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఈటల రాజేందర్

# వాడవాడలా బోనాల వేడుకలు

**కంటోన్మెంట్, జూలై 27 ప్రభాతవార్త :** శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, జయప్రకాష్ నగర్, లోయానగర్‌లోని నల్లపోచమ్మ అమ్మవార్ల దేవాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో మోండ డివిజన్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన సంతోష్ యాదవ్, నాగేష్ యాదవ్, బాబురావు, పానుగంటి నర్సింగ్ రావు, పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు

**బాలంరాయిలో...**

దండుమారెమ్మ ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, నేతలు రమేష్ తదితరులు ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ముప్పిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**3వ వార్డులో...**

కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు బలం రాయి, అంబేద్కర్‌నగర్‌లోని శీతలమ్మ దేవాలయం, దండుమారెమ్మ ఆలయం రైల్ నిలయం అంబేద్కర్ నగర్ జెపి నగర్ లోహియాన్ నగర్ ప్రాంతాల్లో జరిగిన బోనాలు వేడుకల్లో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు దేవులపల్లి శ్రీను కుమార్ ముదిరాజ్ పాల్గొని పూజలు నిర్వహించారు

**మోండా డివిజన్‌లో...**

మోండ డివిజన్ లోని అంబేద్కర్ నగర్లో జరిగిన బోనాలు వేడుకల్లో కార్పొరేటర్ కొంతమంది దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



చికిత్సాలయంను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

## చికిత్సాలయంను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**కంటోన్మెంట్, జూలై 27 ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బాలాజీ కోఆపరేటివ్ సొసైటీలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ఎన్ఎస్ చికిత్సాలయాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ భానుక నర్మదామల్లికార్జున్, బిజెపి నేత బిఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## బాగ్ అంబర్‌పేటలో కొనసాగిన మన్ కీ బాత్

**హైదరాబాద్, జూలై 27 ప్రభాతవార్త:** బిజెపి బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు పి.నాగరాజుచారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ 124వ ఎడిషన్ 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆదివారం బూత్ నెంబర్ 47లో నివాసం ఉండే ఆవుల పరమేష్‌యాదవ్ నివాసంలో విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు, పాండిచ్చేరి రాష్ట్ర ఇంచార్జ్ వేముల అశోక్, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా.ఎస్.గౌతంరావు, నాయకులు ఎడెల్లి అజయ్‌కుమార్, డాక్టర్ హరిచరణ్, ధనుంజయ్, శ్యామ్‌రాజ్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బిజెపి నేతలు

## నగర శివార్లలో శ్రావణ మాస బోనాల సందడి

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలోని పలు గ్రామాల్లో శ్రావణ మాస బోనాలు ఘనంగా జరిగాయి. గుర్రంగూడ, కుర్మల్‌గూడ, జల్‌పల్లి, జిల్లెలగూడ దాసరి నారాయణరావునగర్, సత్యసాయినగర్ రేణుకా ఎల్లమ్మ దేవాలయం తదితర ప్రాంతాల్లో బోనాల పండుగలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుర్రంగూడ కుర్మల్‌గూడల్లో బడంగ్‌పేట్ మాజీ మేయర్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, జల్‌పల్లిలో టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీలో బిఆర్ఎస్ నేత అబ్బనమోని గోపి యాదవ్, సత్యసాయినగర్‌లో మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్‌లు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:**

హైదరాబాద్ శివార్లలోని మీర్‌పేట్‌లో ఆదివారం బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక టిఆర్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ, వివేకానంద ఉత్సవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో టిఆర్ఆర్ విద్యా సంస్థలనందు క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన సీనియర్ డాక్టర్లు రేడియాలజిస్టుతో సహా సిబ్బంది దాదాపు 150 మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అందులో 90 మంది మహిళలకు మెమోగ్రామ్ అల్ట్రా సౌండ్ ఎక్స్‌రే స్కానింగ్ తదితర ఆధునిక క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివేకానంద సమితి సభ్యులు డాక్టర్ రేణుక ఎన్ శుభాంగిణి, స్వరాజ్యలక్ష్మి, పురుషోత్తం, క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్లు నిహారిక, శ్రవణకుమారి, సిమ్రాన్, స్థానిక మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్, టిఆర్ఆర్ విద్యా సంస్థల యాజమాన్యంతో పాటు రవిశంకర్, కృష్ణ, ప్రసాద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూల మొక్కలు పంపిణీ

**సరూర్‌నగర్, జూలై 27 ప్రభాతవార్త:**

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని తిరుమల నగర్ కాలనీ హరిహర క్షేత్రం వద్ద వన మహోత్సవంలో భాగంగా తులసి వనం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి స్థానికులకు పూల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ యాదవ్, మాజీ ఎంపిటిసి అనితా యాదవ్, కార్పొరేషన్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకట సుధీర్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# 2 నుంచి అమరుల యాదిలో సామాజిక చైతన్యయాత్ర

### -కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్, జూలై 27 ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికుల హక్కులకోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఆగస్టు 2న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు ప్రారంభమై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18న ముగింపు చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ యాత్రకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ సభ జరిగింది. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ ఈ యాత్రలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ, స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957లో 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్‌టీల ఏర్పాటు, చెట్టుపై గీతకార్మికునికి హక్కు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకోకోలాలాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడంవల్ల వృత్తి దెబ్బ తింటుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని, ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయని, కల్లు తో పాటు నీరా, తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదు లోని నీరా కేఫ్‌ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం అన్నారు. పండుగలు జాతర లలో అమ్మవారలకు కల్లు సాక పోసిన తర్వాతే కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. పసి బాలింతలకు తాపీయడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. నాడు కంఠమహేశ్వరుడు తాటి వనాన్ని రాక్షసుల నుండి రక్షించాడని నేడు నరరూప రాక్షసుల నుండి వనాన్ని రక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రీబీరీళీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య మరియు జనగాని రాజు గౌడ్, పొన్నం రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత స్వర రచన గానంలో మేటి సుధీర్ కుమార్

### ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ రమణాచారి

**చిక్కడపల్లి జూలై 27 ప్రభాతవార్త:** స్వయంగా గీత రచన స్వర రచన చేసి గానంలో ప్రతిభ చూపగల మేటి సుధీర్‌కుమార్ అని రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ ప్రశంసించారు. వంశీ ఇంటర్నేషనల్-ఇండియా ఆధ్వర్యంలో ఐదు దశాబ్దాల ప్రముఖ సంగీత దర్శకులు, గాయకుడు నల్లూరి సుధీర్‌కుమార్‌కు 'వంశీ జీవిత సాఫల్య సంగీత పురస్కారం-2025' ప్రదానోత్సవ సభ నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలోఅధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ ఆధ్వర్యంలో రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురస్కారాన్ని ప్రదానంచేసి ప్రసంగించారు. గంధర్వ అంశ ఉంటే నే కళాకారులు కాగలరు అని అలాంటి మధుర స్వరజ్ఞాని సుధీర్ అన్నారు అయన గానం వలే సహృదయం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ సుధీర్ కుమార్ వొక కాలం లో ఆకాశ వాణి, దూరదర్శన్ లోనే కాకుండా ప్రతి టీవీ సీరియల్ సింగిల్ ఎపిసోడ్ ప్రైవేట్ పాటలు పని అత్యంత బిజీ గా ఉండే కళాకారుడు అని తెలిపారు ఆయన గొప్ప సృజన శీలి అన్నారు. లలిత సంగీత దర్శకుడు కలగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ తొలి తరం లో ఆకాశ వాణి లో లలిత గీతాలు ప్రచుర్యానికి దోహదం చేసిన వారిలో సుధీర్ ఒకరు అని వివరించారు ప్రముఖ గాయనీ సురేఖామూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సురేఖామూర్తి స్వరసారథ్యం లో గాయనీ గాయకులు వి.ఎ.లక్ష్మి, శశికళాస్వామి, విజయలక్ష్మి, సురేఖామూర్తి, మాధవి, నిత్యసంతోషిణి, అమృత వల్లి, హిమబిందు, డాక్టర్ జె.శ్రీకాంత్, వినోద్ బాబు, సాయిరామ్, శ్రావ్యశృతి తదితరులు గానం చేస్తారు. ఎస్ఎల్ఎంసిఎం మ్యూజిక్ కాలేజ్ స్టూడెంట్స్ సంగీత కార్యక్రమం అద్భుతంగా సాగింది. సుధామయి వ్యాఖ్యానం చేశారు.



నల్లూరి సుధీర్‌కుమార్‌కు 'వంశీ జీవిత సాఫల్య సంగీత పురస్కారం-2025' ప్రదానం చేసిన దృశ్యం



జాతీయ జెండాను ఎగురవేసిన బండి రమేష్

## కాంగ్రెస్ పార్టీ జెండా పేదలకు అజెండా : బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 27, ప్రభాతవార్త :** కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా అని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, సేవాలాల్ స్టేట్ సెక్రెటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ బొట్టు శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివచౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య, సాయి తులసి పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్

**వివేకానంద నగర్ కాలనీ, జూలై 27, ప్రభాతవార్త:** కాలనీలలో ఉన్న సమస్యలను తమదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని వివేకానందనగర్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. ఆదివారం వివేకానందనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగా ఏర్పడిన కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ డివిజన్‌లోని కాలనీలలో పెండింగ్ పనులను పూర్తి చేస్తూ ఇంకా కాలనీలలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, శాంతినగర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్.ఎన్. రెడ్డి, కోశాధికారి ఏ.కిషోర్, సలహాదారుడు సత్తయ్య, మురళీమోహన్, ప్రవీణ్ కుమార్, మురళిగౌడ్, మురళీకృష్ణ, నవీన్ కుమార్, నరసింహాచారి, మహేష్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ సివిల్ కోర్టులో వైభవంగా బోనాల ఉత్సవాలు

**చార్మినార్, జూలై 27 ప్రభాతవార్త :** పాతబస్తీ పురానీహవేలీలోని సిటీ సివిల్ కోర్టులో ఆదివారం ఉద్యోగులు వైభవంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిటి సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశిధర్‌రెడ్డి, ఆల్ ఇండియా ఎంప్లాయిస్ అధ్యక్షులు బి.లక్ష్మణ్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌వి సుబ్బయ్య, కార్యదర్శి వివి రమణరావు, సిఎఓ రామసుబ్బారెడ్డి, నజీర్, సాయికుమార్, సిటి సివిల్ కోర్టు కార్యదర్శి ఆర్ ఉదయ్‌కుమార్, రాకేష్, దామోదర్, నరేష్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఉచిత న్యాయ సహాయ శిబిరం

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 27, ప్రభాతవార్త :** వివి లా అసోసియేట్స్, లీగల్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం కూకట్‌పల్లిలో ఉచిత న్యాయ సహాయ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది న్యాయ సలహాలు తీసుకున్నారు. సుప్రీం కోర్టు న్యాయవాది హర్షిత, హైకోర్టు న్యాయవాది విజిత, విద్యుత్ వర్మ, శ్రీనివాస్, కృష్ణమోహన్, శివ, భారతి, క్రాంతి తదితరులు పాల్గొని ఉచితంగా న్యాయ సలహా సహాయం చేసారు. ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లా డుతూ ఈ ఒక్క న్యాయ శిబిరం ప్రతి నెల నిర్వహిస్తామని చెప్పారు. ఒకవేళ ఎవరికైనా తమ చట్టపరమైన కేసులకు న్యాయవాదులను నియమించుకోవడానికి సామర్థం లేకపోతే, అలాంటి వారికి ఈ ఉచిత న్యాయ సహాయ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయనీ తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విజిత్ వర్మని అభినందిస్తున్నానని వివేక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాపాక శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వినోద్ గౌడ్, సుద, భగవంత్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్, జూకంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు

### ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజ

**చార్మినార్, జూలై 27 ప్రభాతవార్త :** పాతబస్తీలో బోనాల జాతర ఉత్సవాలు ప్రశాంతంగా జరిగా యని ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజ అన్నారు. పాతనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ జి.రాఘవేందర్ ఆధ్వర్యంలో ఆదివారం హరిబౌలిలోని అక్కన్న మాదన్న శ్రీమహంకాళి మందిరంలో జరిగిన బోనాల జాతర ఉత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అడిషనల్ ట్రాఫిక్ డిసిపి రాందాస్ తేజ, ఛత్రినాక ఏసిపి చంద్రశేఖర్, చార్మినార్ ట్రాఫిక్ ఏసిపి కె.లక్ష్మణ్‌తోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు, పలు దేవాలయాల కమిటీల ప్రతినిధులకు పాతనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి తరుపున మెమోంటోలు ప్రదానం చేసి శాలువతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రాందాస్ తేజ మాట్లాడుతూ పాతబస్తీలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేందర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగినందుకు అధికారులకు, ఆలయాల కమిటీల ప్రతినిధులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఛత్రినాక ట్రాఫిక్ సిఐ మోహన్‌రావు, మొగల్‌పుర డిఐ అశోక్, ఫలక్‌నుమా సిఐ ఆదిరెడ్డి, ఫలక్‌నుమా విద్యుత్ ఏడిఈ రాజు, పాతనగర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేందర్, వివిధ దేవాలయాల కమిటీల ప్రతినిధులు గాజుల అంజయ్య, మారుతి యాదవ్, మధుసూదన్ యాదవ్, హంసరాజ్, రాందేవ్ అగర్వాల్, ప్రభాకర్‌రావు, కె.వెంకటేష్, ఆదర్ల మహేష్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలి

**సైఫాబాద్, జులై 27 ప్రభాతవార్త:** విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు విద్యాసంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ హర్షం వ్యక్తంచేసింది. తీర్పు సైకాలజిస్ట్ రంగానికి, సైకాలజిస్టులకు లభించిన అమూల్యమైన విజయమన్నారు. విద్యార్థులలో ఆత్మహత్యల నివారణ, మానసిక వత్తిళ్లను తగ్గించడం, ప్రవర్తనలలో మార్పులను గుర్తించడం, అభ్యాసన సమర్థాలను పెంపొందించడంలో సైకాలజిస్టుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోవడం ఆందోళనలు కలిగిస్తున్నదని, అకడమిక్ వత్తిడి, తోటి వారి వత్తిడి, కుటుంబ సమస్యలను, సామాజిక వత్తిళ్ళు, భవిష్యత్తుపై అనిశ్చిత వంటివి విద్యార్థులను తీవ్రమైన మానసిక వత్తిడికి గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కారించడానికి విద్యార్థులకు మానసిక మద్దతు అవసరాన్నిగుర్తించి సుప్రీంకోర్టు తీర్పుఇచ్చిందన్నారు. విద్యా సంస్థల్లో సైకాలజిస్టులు కౌన్సిలింగ్ ఇవ్వడమేకాకుండా విద్యార్థుల సమగ్ర మానసిక, సామాజిక అభివృద్ధికి బహుముఖ పాత్రను పోషిస్తారని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి అన్నివిద్యాసంస్థల్లో ప్రభుత్వం సైకాలజిస్టులను నియమించాలని, ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు.

## జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న శ్రీహరి స్వామి

**చిక్కడపల్లి, జూలై 27 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ అచీవ్‌మెంట్ అవార్డ్స్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ అకాడమి, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వివిధరంగాల్లో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగరానికి చెందిన అర్చకులు తెనాలి శ్రీహరి స్వామికి జ్యోతిష్యంలో చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ అందుకోవడం జరిగింది. శ్రీహరి స్వామి గత 15 సంవత్సరాలుగా అర్చకులుగా చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాథ్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్.బి..చబ్బి, ఆచార్య గణేశ్వర మహాస్వామీజీ, బసవరాజ మహా స్వామీజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు10న ఐదు గుళ్ల పోచమ్మ తల్లికి బోనాలు

**రామచంద్రాపురం, జూలై 27, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మందుములలో ఆగస్టు 10వ తారీఖున శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ల పోచమ్మ తల్లికి బోనాల ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తీర్మానించారు. ఆదివారం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కమిటి బాధ్యులు, కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ సమావేశం అయిబోనాల తేదీని ఖరారు చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాఖీ పర్వదినం అనంతరం వచ్చే ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, అమ్మవారిని దర్శించుకుని పునీతులు కావాలని కార్పోరేటర్ పుష్పనగేష్ డివిజన్ ప్రజలకు సూచించారు.

## నల్లవాగు ప్రాజెక్టును టూరిజంగా అభివృద్ధిచేస్తాం

**-విలేఖరులతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**సిర్గాపూర్జూలై27, ప్రభాతవార్త:** నల్లవాగు ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను టూరింజంతో అభివృద్ది చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారంఎమ్మెల్యేనల్లవాగు ప్రాజెక్టును పరిశీలించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్నవర్షాలతోనల్లవాగుప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటోందన్నారు. ప్రాజెక్టు కట్టపై పెరిగిన పొదలను తొలగించాలని ఏఈవర్ధర్‌రెడ్డికి సూచించారు. ప్రాజెక్టులో నీటిమట్టం 1493అడుగులుండగా ప్రస్తుతం 1481 అడుగుకు నీరు చేరుకుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు రమేష్ చౌహాన్, యాదవరెడ్డి, జిత్తురెడ్డి, మల్డొడ్డి తుకారాం, విఠల్, రవి పాటిల్, జైరాజ్, శ్యామ్ ముదిరాజ్, వీరచారి పాల్గొన్నారు.

## సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్సియల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**సిర్గాపూర్, జులై27, ప్రభాతవార్త:** మండలపరిధిలోనినల్లవాగు గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేను విద్యార్థులు ఆప్యాయంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్నతాగునీరు, భోజనంనాణ్యతగాఉండేలాచూసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, నాయకులు, మాజీసర్పంచ్‌లు రమేష్ చౌహాన్, యాదవరెడ్డి, జిత్తురెడ్డి, రవి పాటిల్, బండారి సాయిలు, జైరాజ్, వీరచారి, శ్యామ్ ముదిరాజ్, సంగ్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, జులై27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన నిజాముద్దీన్‌కు ఆదివారం రాష్ట్రకాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, దిగంబర్‌రెడ్డి, సిద్దారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మల్గొండ పాల్గొన్నారు.

## నీటి కుంటలా రోడ్డు-విద్యార్థులకు తప్పని ఇబ్బందులు



**నాగల్‌గిద్ద, జులై 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డునీటి కుంటను తలపిస్తోంది. వర్షాలు కురిసిన ప్రతి సారి పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని విద్యార్థులు వినతి చేస్తున్నారు.

## జూదరుల అరెస్టు-పేకముక్కలు, నగదు స్వాధీనం

**న్యాల్‌కల్, జులై 27, ప్రభాతవార్త:** పోలీసు ఠాణా పరిధిలోని ఖలీల్‌పూర్ గ్రామ శివారులో చెరుకు తోటలో రహస్యంగా జూద ఆడుతున్న జూదరులను ఆదివారం ఎస్ఐ అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ సుజిత్ దోమ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్‌లో నివాసం ఉండే మాదాసు శివానంద్‌కు చెందిన చెరుకు తోటలో జూదం ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందందంతో పోలీసు సిబ్బందితో కలిసి జూదగృహంపై దాడి చేసి జూద ఆడుతున్న జూదరులు తమ కాళ్లకు బుద్దిచెప్పకుండా పకడ్బందీగా దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకుని 52 పేక ముక్కలను, 17వేల రూపాయల నగదును, 5 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దోమ సుజిత్ వివరించారు.

## వాగులో నవజాత శిశువు మృతదేహం

**అక్కన్నపేట, జులై27, ప్రభాతవార్త :** అప్పుడే పుట్టిన నవజాత శిశువును గుర్తు తెలియని వ్యక్తులు కేశనాయక్‌తండాలోని వాగులో వదిలేశారు. మృతి చెందిన శిశువు మృత దేహాన్ని ఆదివారం రోజున గమనించిన గ్రామస్థులు అక్కన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రశాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనుమానస్తులు ఎవరైనా ఉంటే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ గ్రామస్థులను కోరారు. శిశువు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన వివరించారు.

## చెరువు గండిని పూడ్చిన అధికారులు

**పుల్‌కల్, జులై 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్‌కల్ గ్రామ శివారులోని చిట్టారెడ్డి చెరువు ఆనకట్టపై పడిన గండిని అధికారులు పూడ్చివేయించారు. గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తన్న వర్షానికి చెరువు గరిష్ట స్థాయికి నీటి మట్టం చేరుకోవడంతో చెరువు ఆనకట్ట దెబ్బతిని గండి పడింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ విశ్వజన్‌లు ఆదివారం చెరువుకట్టను పరిశీలించి ఎక్సవేటర్ సహాయంతో ఆనకట్టపై పడిన గండిని పూడ్చి వేయింఆరు. చెరువు కట్టపై మట్టిని పోయించి పటిష్టం చేయించారు. చెరవు కట్టపై పడిన గండిని అధికారులు పూడ్చినట్లు తెలుసుకున్న రైతులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల మండల నూతన కార్యవర్గం

**కొండపాక, జులై 27, ప్రభాతవార్త :** కొండపాక మండల భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గన్ని ఆదివారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా జక్కుల కిషన్, ఉపాధ్యక్షులుగా బోకే రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిల్లి భూపాల్, గౌరవ అధ్యక్షులుగా ఎం.డి నబి, ముత్యాల దేవరాజు, వడ్డకొండ శ్రీనివాస్‌గౌడ్, వాసరి కనకరావు, కోశాధికారిగా దబ్బెట యాదిమల్లు, సంయుక్త కార్యదర్శిగా చంది రమేష్, సహాయ కార్యదర్శిగా కోడూరి అంజనేయులు, ప్రచార కార్యదర్శిగా సంగంపాక రాజు, సలహాదారులుగా ఉప్పరి శ్రీను, సనువాల కైలాస్, ఎర్రగొల్ల మల్లేశంలను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

# ఐటిఐలో బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**రామచంద్రాపురం, జూలై27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలను టాటా సంస్థ సహకారంతోఅడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతోందని, ఆధునిక పారిశ్రామిక రంగానికి అనుగుణంగా నూతన కోర్సులను ప్రారంభించడంతో పాటు ప్రాంగణ నియామకా ద్వార ప్రముక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని పటాన్‌చెరు ఐటిఐ ప్రాంగణంలో నూతన కోర్సులకు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించి, టాటా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సంఎటర్‌లను పరిశీలించారు. ఐటిఐతో పాటు ఏటీసీలో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామక వాడగా పేరుగాంచిన పటాన్‌చెరు నియోజకర్గంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు నడుస్తున్నాయని, ఆలయ పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలోఐటిఐతోపాటుఏటీసీసెంటర్లుశిక్షణ కేంద్రాలకు ఉపయోగపడ తాయన్నారు. టాటా సంస్థ తమ సామాజిక బాధ్యతలో భాగంగా 42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10వేల అడుగుల విస్తీర్ణంలో ఆధునిక యంత్ర సామాగ్రితో శిక్షణ కేంద్రాన్ని నిర్మించనుందన్నారు. రాబోయే 5 సంవత్సరాల పాటు టాటా సంస్థ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న 6 కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవి) రిపేరింగ్, అడ్వాన్స్ సిఎంసి మిషన్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్అండ్ రోబోటిక్, ఆర్టిసియన్ యూజ్డ్ అడ్వాన్స్ టూల్స్ కోర్సు, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫైయర్‌కోర్సు, వడ్డువేరు ఉత్తత్తుల రంగంలోఉండే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరమ్మత్తులు అంశాల్లో కోర్సులు ప్రవేశ పెట్టారన్నారు. 10వ తరగతి పాసైనవిద్యార్థి ఆయా కోర్సులు చేయడానికి అర్హులన్నారు. ప్రతి సంవత్సరం 6 కోర్సులలో240 మంది విద్యార్థులు విద్యను అందుకోవచ్చని, ఐటిఐతో పాటు పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభం అయ్యాయన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వివరించారు.ార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ ఎంపిపి అధ్యఒఉలు యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, దశరథ్‌రెడ్డి, టీజీ ఐఐసి జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ వీర మల్లేష్, నాయకులు పరమేశ్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఐటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజ్‌వీల్స్‌తో ఇష్టానుసారంగా రోడ్లపైకి

**పట్టించుకొని అధికారులు**



**చిన్నశంకరంపేట, జూలై 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం కోట్లాది రుపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాలకు సైతం రహదారులను నిర్మిస్తుంటే కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌లతో కొందరు నిర్లక్ష్యంగా, ఇష్టానుసారంగా రోడ్లపై నుండి నడిపిస్తూ ధ్వంసం చేస్తున్నారు. సంబధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చోద్యంచూస్తున్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. కేజ్‌విల్స్ ట్రాక్టర్‌లతో రోడ్లపైకి రావద్దని అధికారులు చెబుతున్నపట్పికి ఎవరూ పట్టించుకోవడం లేదు. కొన్ని సంవత్సరాల పాటు ఉండాల్సిన రోడ్లు మూన్నాళ్లకే పాడైపోతున్నాయి. ప్రస్తుత సిజన్‌లో పంట పొలాల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చిన్నశంకరంపేటనుండిమెదక్, గవ్వలపల్లినుండిఅక్కన్నపేట, గజగట్లపల్లి, రుద్రారం, చిన్నశంకరంపేట-నార్సింగిరోడపై కేజ్‌వీల్స్ తో ట్రాక్టర్ల యజవ ానులు తారురోడ్లపైతిప్పుతుండటంతో రోడ్లు పాడయిపోయి, గుంతలు ఏర్పడుతున్నాయి. కోట్లాది రుపాయలతో నిర్మించిన రోడ్లపై హెచ్చరిక బోర్డులు అక్కడక్కడే ఏర్పాటు చేశారు. అంతే కాని క్షేత్ర స్థాయిలో వీటిపై చర్యలులేవు. రహదారులు మన్నికగా ఉండాలంటే గ్రామాల్లో ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం సబంధిత అధికారులపై ఉంది.

## వర్షానికి కూలిన ఇళ్లు

**చిన్నశంకరంపేట, జులై 27, ప్రభాతవార్త:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని దప్పు నర్సింలుకు చెందిన నివాస గృహం పాక్షికంగా కూలిపోయింది.



శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వారిని పునారవాస కేంద్రానికి తరలించాలని తహసీల్దార్ మాలతి సూచించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పూరాతన ఇండ్లలో ఉంటున్నవారు వెంటనే పునరావాస కేంద్రంలోకి వెళ్లాలని సూచించారు. అలాగే మండలంలోని పలు కుంటలు, చెరువులలో నీరుచేరి జలకళ సంతరించుకుంది.

## ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలం

**మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**సిద్దిపేట , జూలై 27 , ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలం అని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని రంగనాయక్‌సాగర్ రిజర్వాయర్‌పై మూడవ విడత హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని సిని నటుడు సంపూర్ణేష్‌బాబుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతోనే ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వైపు ప్రజలను చైతన్యం చేసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలను కచ్చితంగా ప్రోత్స హించాలన్నారు.

ప్రతీ మనిషి నేను నాకుటుంబం కాకుండా నేను నా ప్రజలందరూ బాగుండాలని కోరుకునే స్థితికి రావాలన్నారు. ఆరోగ్యవంతంమైన సమాజం కోసం మోడీ పరితపిస్తున్నారన్నారు. అనంతరం సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, యువత గ్రడ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్‌ల బారిన పడి బంగారు భవిష్యత్తును నాషనం చేసుకుంటున్నారని యువత బాగుంటేనే దేశం బాగుంటుందని, కావున యువత చెడుకు అలవాటు పడకుండా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. నిర్వహించిన మారథాన్‌లో ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, సిద్దిపేట మాజీ ఎఎంసి చైర్మెన్ సాయిరాం, బిజెపి జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మందికృష్ణ మాదిగ సభకు తరలిరండి

**జహీరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 28న నిర్వహించే వికలాంగులు, చూయుత పెన్షన్‌దారుల జిల్లా సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంద కృష్ణ మాదిగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని ఎంఎస్సె రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రాయకోటి నరసింహులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని అతిథి గృహంలో ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్రహం మాదిగ, రాయకోటి నరసింహులు మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల పెన్షన్‌లను పెంచుతామని హామి చేసి గద్దెనెక్కి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్‌లను పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చేసిన హామి మేరకు పెన్షన్‌లు పెంచేలా మందకృష్ణ మాదిగ సమక్షంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి పెన్షన్‌దారులు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉల్లాస్‌మాదిగ, మహాజన్ సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జైరాజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మొగుడంపల్లి ఇంచార్జి నిర్మల్ మాదిగ, రాజు మాదిగ, మున్ని భాయ్, ప్రదీప్ మాదిగ, ప్రశాంత్ మాదిగలు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ఘనంగా పీర్ల పండగ

**కంది, జులై 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారంపీర్ల పండగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా ప్రజలు పీర్ల పండగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గ్రామ శివారులోని దర్గా నుంచి గ్రామ నడి వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా కరుణించాలని పీర్లను వేడుకున్నట్లు ప్రజలు పేర్కొన్నారు. పీర్ల పండగను గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు చేరుకుని పీర్లను దర్శించుకున్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారుల శ్రీకారం



**న్యాల్‌కల్, జులై 27, ప్రభాతవార్త:** భూభారతి రెవిన్యూ సదస్సులో స్వీకరించిన ధరఖాస్తుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు ధరఖాస్తు దారులతో సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ఏండ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేసిందని రాజిరెడ్డి గుర్తు చేశారు. అందిన ధరఖాస్తులను క్షుణంగా పరిశీలించి త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని రాజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు, ఆర్ శ్యాంరావు, ధరణి ఆపరేటర్ బిక్షపతి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన గణపతి

**నాగల్‌గిద్ద, జూలై 27, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను ఆదివారం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శిఎస్ గణపతి మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఎస్ఐని సన్మానించిన వారిలో మండల నాయకులు లక్ష్మణ్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జంబల్ అశోక్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

**కొల్చారం, జులై 27(ప్రభాతవార్త):** వాతావరణంలో మార్పులు కారణంగా అలాగే మోస్తారువర్షలు కురవడంతోహాస్టల్ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారనియుఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులుజగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండల కేంద్రములోఐ కెజీబీవీ, బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక హాస్టల్ ప్రత్యేక అధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు సూచనలు చేయాలని టిఫిన్, భోజనంవేడి, వేడిగాపెట్టాలనిఆయనఅన్నారు. అందుబాటులో టాబ్లెట్లుఉంచాలని ఆహారం పట్ల నిరక్ష్యం చేయకూడదని వర్కర్లకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. అధికారులు హాస్టల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆయన కోరారు

# పుట్టగొడుగుల్లా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు




,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్

**ఫాస్ట్‌పుడ్‌సెంటర్లుకాదు, ఫాస్ట్ ఫాయిజన్ కేంద్రాలు**

**గుడ్లప్పగించి చూస్తున్న పుడ్‌సేఫ్టీ అధికారులు**

**చేర్యాల, జులై 27, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులులేకుండావుట్ట గొడుగుల్లాఫాస్టుపుడ్‌సెంటర్లు, హోటళ్ళు, బెకరీలు చేర్యాలలో పుట్టుకొస్తున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదు. వేడివేడిగా నోరూరించే తినుబండ రాళ్ళను ఏంచక్క రోడ్ల పక్కనే తోపుడు బండ్లపై పెట్టి ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కొందరు ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

మసాలా, గసాల టేస్టీ సాల్ట్‌లు వేసి ప్రజలను ఆకర్శించే విధంగా విచ్చలవిడిగా ఫాస్ట్‌పుడ్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. పట్టణంలో సాయంత్రం కాగానే ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, తోపుడు బండ్ల ముందు జనాలు కిక్కిరిసి పోతున్నారు. ఎటు చూసిన గుమ గుమలాడే వంటకాలతో జనాల మనసులను దోచు కుంటున్నారు. మరికొన్నిమాల్స్ సెంటర్లలో నాణ్యతలేనినిత్యవసర సరులు అమ్ముతున్నారన్నా విమర్శలు వినిపిస్తున్నాయి.

దీంతోఅధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణంలో కొన్నిఫాస్ట్‌పుడ్‌సెంటర్లు, హోటళ్ళు, బెకరీల వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుంది. కాని దీని వల్ల రోగాల బారినపడటం ఖాయమని వైద్యులు తెలుపుతున్నారు. అంతే కాకుండా గుండెకు సంబందితవ్యాధులు, కొలెస్ట్రాల్, బిపి, షుగర్, కిడ్నీ, కాలేయం తదితర అవయవాలపై కొవ్వుపెరిగిపేరాలసిస్, హార్ట్‌స్టోక్ వచ్చే అవకాశా లున్నాయంటున్నారు వైద్యులు ఇప్పటికైన సంబంధిత అధికారులు పట్టణంలోని ఈ సెంటర్లపై దాడులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. ఫాస్ట్‌పుడ్, జంక్‌పుడ్‌వల్ల అనారోగ్యానికి గురవుతారు...

**ప్రభుత్వ వైద్యులు దేవేందర్..**

ఫాస్ట్‌పుడ్, జంక్‌పుడ్ తినడం వల్ల అనేక రోగాలు తలెత్తనున్నాయని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు. వాడిన నూనెలను మళ్ళీ వాడటం వల్లా జీర్ణాశయ సంబంధిత క్యాన్సర్లు, గుండె జబ్బులురావడమే గాక, గాస్ట్రో ఎంటిరైటీస్, వాంతులు వచ్చే అవకాశాలున్నాయి. ఎక్కువ ప్రిసర్వేటివ్స్ కలిపిన ఆహార పదార్థాలు తినడం వల్లా కూడా అనారోగ్యాలకు గురవుతారన్నారు. దీంతో ఎవరైన సరే ఫాస్ట్‌పుడ్, హోటళ్ళు, బేకరీలతో పాటు తోపుడు బండ్లపై వండే తినుబండరాళ్ళకు ప్రజలు దూరంగాఉండి, ఆరోగ్యకరమైనఆహార పదార్థాలను అవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

## సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలు



**రామచంద్రాపురం, జూలై27, ప్రభాతవార్త:** బిహెచ్ఈఎల్ శ్రీ శ్రేయసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భారతీ నగర్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి నివాసంలో శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుని గృహ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగాఏర్పాటుచేసిన శ్రీసత్యసాయిబాబా చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పటాన్‌చెరు బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు.

## 1కిలో250 గ్రాముల ఎండు గంజాయి, 6.5లీటర్ల అక్రమ మద్యం పట్టివేత

**మునిపల్లి, జూలై27ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎఐఈఎస్ మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పర్యవేక్షణలో కంకోల్ టోల్‌ప్లాజా వద్ద శనివారంనాడు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 6.5 లీటర్లు అక్రమ మద్యం, 1కిలో250గ్రాముల గంజాయిపొడి స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సిఐ వీణారెడ్డి తెలిపారు. గోవానుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా, ఓ ట్రావెల్స్ బస్సులో 6.5 లీటర్ల అక్రమమద్యాన్నిస్వాధీనంచేసుకున్నామన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని మూసాపేట్‌కు చెందిన శ్రీధర్, జెహార అనే ఇద్దరు వ్యక్తులు జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపుకు హోండా యాక్టివాపై 1250 గ్రాముల ఎండుగంజాయి పొడి తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐయాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు యాదయ్య, మల్లయ్య, కరీం, ప్రహ్లాద రెడ్డి, ఉమాలు ఉన్నారు.

## చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సిఐటియు కే సాధ్యం




**పటాన్‌చెరు, జూలై 27, ప్రభాతవార్త:** పటాన్ చెరుయాజమాన్యాలతో కొట్లాడి కార్మికుల హక్కులు సాధించడంలో సిఐటియు ముందుంటుందని కిర్బీ పరిశ్రమ యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ఐలా భవన్ లో జరిగిన కిర్బీ కార్మికుల సమావేశంనకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాములు మాట్లాడుతూ నిత్యము కార్మికులకు అండగా ఉండేది సిఐటీయూ నే అని అన్నారు. కిర్బీ పరిశ్రమలో త్వరలో జరిగి యూనియన్ ఎన్నికల్లో సిఐటీయును మరోసారి చుక్క గుర్తుకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికీ పరిశ్రమలో రెండు చారిత్రాత్మక వేతన ఒప్పందాలు చేశామని ఆయన గుర్తు చేశారు. అనేక చట్టపరమైన సౌకర్యాలు సాధించిన చరిత్ర సిఐటియు కే ఉందని చెప్పారు. మరో కోసం సీఐటీయూ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కేవలం సీఐటీయూ ద్వారానే పరిష్కారమవుతాయని, సిఐటియు ఉన్నచోటనే భారీ వేతన ఒప్పందలు అవుతున్నాయని, కొత్త సౌకర్యాలు సాధించబడుతున్నాయని ఆయన అన్నారు, యజమాన్యాలతో కొట్లాడి హక్కులు సాధించడంలో సిఐటియు ముందు ఉందని, కార్మికలకు అండ గా ఉంటుందని ఆయన అన్నారు. సిఐటియు ద్వారా మాత్రమే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు, అందుకే అనేక పరిశ్రమలో కార్మికులు సీఐటీయూ ను ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, జిల్లా నాయకులు కే రాజయ్య, జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అనేక హక్కులు సాధించామని, రాబోయే కాలంలో అనే హక్కులు సాధిస్తామని అన్నారు. సిఐటియు ఉన్నచోటినే కార్మికుల జీవితాలు బాగుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే రాజయ్య, నాయకులు మాణిక్, వి ఎస్ రాజు, నాగప్రసాద్, తలారి శ్రీనివాస్, లకన్, శంకర్, మల్లేష్, సోమన్న, ఏడుకొండలు , మహేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, రాములు, బిలాల్, పాల్గొన్నారు.

## శిష్యుల ఎదుగుదలే గురువులకు సంతోషం



రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలకిషన్‌శర్మ కొండపాక, జూలై 27, ప్రభాతవార్తదేశానికి, కన్న తల్లిండ్రులకు, ఉన్న ఊరికి సేవ చేసిన శిష్యులను చూసి గురువులు ఎంతోసంతోష పడతారని రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలకిషన్‌శర్మ, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు అన్నారు. అదివారం దుద్దెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2000, 2001 సంవత్సరంలో 10 తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగాతాము చదువు నేర్పిన ప్రతి విద్యార్థి ఎదిగి భవిష్యత్ భారతదేశానికి సేవలందించే స్థాయిలో నిలవడమే ఉపాధ్యాయులకు నిజమైన బహుమతి అన్నారు. విద్యాబుద్దులు నేర్చుకున్నవారు ఎదిగి ఉన్నత స్థాయికిఎదిగితేనే సార్ధకత ఉంటుందన్నారు. తాము చదువునేర్పిన వారందరు ఉన్నత స్థాయిలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒకరికొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. వారు చదువుకున్న పాత కాలం విషయాలను నేమరువేసుకున్నారు. రోజంత అటపాటలతో సంతోషంతో గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు అమరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఎంపిఒ సిహెచ్ శ్రీనివాస్, వెంకటేశం పాల్గొని మాట్లాడారు. పూర్వ విద్యార్థులు జగపతి ఎల్లయ్య, నరసింగరావు, నరేష్, వెంకటేశం, కిషన్‌రావు, గోనె రమేష్, నవీన్, యాదగిరి, కనకయ్య, నాగరాజు, మహేందర్‌రెడ్డి, సందీప్, శ్రీనివాస్, అరుణ, స్వప్న, కవిత, రేణుక పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

**శివ్వంపేట, జులై 27 ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి తన సహాయం తప్పకుండా అందిస్తానని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రభుత్వ కళాశాలలో శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో 60 వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులవీన్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సదుపాయాల కోసం తన వంతుసహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆయన అన్నారు. అదేవిధంగా కళాశాలలోనిఉన్న మరుగుదొడ్ల సమస్యను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా సొంత ఖర్చులతో నిర్మిస్తారని ఆయన అన్నారు. అనంతరంసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, నాయకులు లక్ష్మీ కాంతారావు, కమలాపూర్ సింగ్, రాఘవరెడ్డి, వారాల గణేష్, కమలయ్య గారి వెంకటేష్, ప్రభు లింగం, యువ నాయకులు ఈసు గారి అరుణ్, బుర్ర మురళి గౌడ్, ఇస్సారపు రాజు, పెద్దపులి సతీష్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

# కలిసి కదులుదాం.. బలంగా పోరాడదాం..

### -టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య

**షాద్‌నగర్, జూలై27, ప్రభాతవార్త:** టిడబ్ల్యుఎఫ్ సభ్యత్వం తీసుకున్న షాద్ నగర్ మెజార్టీ సీనియర్ జర్నలిస్టులు కనివిని ఎరుగనీ రీతిలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సీయాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్, టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి, బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు. పోరాటం మొదలైంది.. రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని, ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి, గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్, దిశ ఆర్కే, విష్ణు, అశోక్, చక్రవర్తి, రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్, వెంకటయ్య, హర్షద్, మూయిస్ తదితరులు పాల్గొన్నారు.



అనసూయ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## చైతన్య కళాశాల డైరెక్టర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**చేవెళ్ల, జూలై 27, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చేందిన సునుగంటి అనుసూయ మృత దేహంను ఆదివారం చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సందర్శించారు. శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ తల్లి అనసూయ ఆనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మద్నాహ్నం మరణించిన విషయం తెలుసుకుని హుటాహుటిన మల్కాపూర్ గ్రామానికి చేరుకుని శ్రీకాంత్ కుటుంబానికి సానుభూతిని తెలిపారు. అనసూత మృత తిరని లోటని కుటుంబానికి దైర్యం చేప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిసిటి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, రవీందర్, యాదిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

## సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ధారూరు, జులై 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కెరెల్లి శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాదూరం కంటి వైద్యశాల వారు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా 195 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 120 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. 40 మందికి కాంటాక్ట్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించగా త్వరలో వారికి సాదూరం కంటి ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సమన్వయకర్త చిరంజీవి రెడ్డి, మహమ్మద్ బషీర్, శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం సలహాదారుడు అనంతరెడ్డి, ప్రేమ్ కుమార్, వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి ,డాక్టర్ భగవాన్ ,డాక్టర్ రంజిత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

## స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి

**ధారూరు, జులై 27, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో మండల బిజెపి అధ్యక్షులు రాజు నాయక్ అధ్యక్షతన స్థానిక సంస్థ ఎన్నికలపై స్థానిక కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా జిల్లా అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటిగారి శివరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు, ఒకటి జడ్పిటిసి స్థానం గెలిపించుకునేందుకు కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ు నెరవేర్చడంలో ప్రజలకు మోసం చేస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి తెలంగాణ ఆస్తిత్వాన్ని దోచుకుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వివేకానందరెడ్డి, దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు, నరేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, రవీందర్, కృష్ణ, కావలి అంజయ్య, వెంకటయ్య, పరమేష్, రాఘవేందర్ గౌడ్, గోపాల్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల చేరిక

**కొడంగల్, జూలై 27భాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అప్పాయిపల్లికి చెందిన బాల్‌రాజ్, పాండునాయక్, రాంజీనాయక్, కాష్యానాయక్‌ల అద్వర్యంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసుఫ్, కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు కిషన్‌నాయక్, బాబునాయక్, బాబ్యనాయక్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.





వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

## దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** దేవరయాంజాల్‌లోని న్యూకాలనీ యూత్ వారి ఆధ్వర్యంలో జివికె గ్రీన్ హెల్త్ హాస్పిటల్ వారు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి సుమారు 72మందికి పరీక్షలు బిపి, షుగర్, థైరాయిడ్, పలు వాటికి సంబంధించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా వారు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఉచితంగా ఆరోగ్య శిబిరం నిర్వహించటం పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. పేద ప్రజలు ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు ఆ హాస్పిటల్ వారికి ఆ యూత్ వారికి జైపాల్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూకాలనీ యూత్ సభ్యులు, హాస్పిటల్ ప్రతినిధులు, గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం భారత వైజ్ఞానిక రంగాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో ఆదివారం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఎపిజె.అబ్దుల్‌కలాం వర్ధంతిని నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు కలాం విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. దేశ రక్షణ రంగంలో కలాం పలు ఆవిష్కరణలు చేసి అంతరిక్ష గమనాన్ని మార్చి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో చీమల భానుయాదవ్, సత్యనారాయణ, కృష్ణయాదవ్, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, సదానందరెడ్డి, మహేశ్, సాయిలు, రఘురాంరెడ్డి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు షాబాద్‌కు ప్రభుత్వ చీఫ్ విప్ రాక

**షాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన, షాబాద్ పీహెచ్సీలో వనమహోత్సవం, ఎంపిడివో కార్యాలయంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యాక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిలు హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిరంజీవి అభిమాని కుటుంబానికి చేయూత

**నందిగామ, జూలై 27, ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని నందిగామ కు చెందిన సప్పిడి నరసింహులు గత వారం రోజుల క్రితం మృతి చెందారు. కడునిరుపేద కుటుంబంలో ఉన్న సప్పిడి నరసింహులు కుటుంబ సభ్యులకు సదర్ శ్రీను, జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ ఆదివారం ఓదార్పు నిస్తూ మానవతా దృక్పథంతో అతని దినవారానికి సరిపడ ఆహార వస్తు సోమాగ్రి కోసం రూ.7000 అందజేశారు. నిరుపేద కుటుంబానికి అప్పన్న హస్తం ఇస్తూ కొండంత భరోసా ఇస్తున్న సదర్ శీను సేవలను కొనియాడుతూ నర్సింలు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

**కొడంగల్, జూలై 27భాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీబాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్దులు ఉత్సహంగా ఆత్మీ సమ్మేళనం జరుపుకున్నారు. పాఠశాలలో 1997.1998 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థిని విద్యార్దులు ఆదివారం అదే పాఠశాలలో ఆపూర్వ ఆత్మీ సమ్మేళనం నిర్వహించారు. 27 ఏళ్ళ అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్దులు ఆనాటి జ్ఞాపకాలలో మైమరచి పోయారు. అప్పుడు చదువు చెప్పిన ఉపాద్యాయులు వెంకటప్ప, రవీందర్, పద్మ, నిర్మల, షహీద, నర్సింగ్‌నాయక్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్దులు క్రాంతికుమార్, శ్రీకాంత్, నాగరాజు, ప్రవీన్, చంద్రమోహన్, సంజీవ్, హేమలత, జయశ్రీ తదితరులు ఆటపాటలతో సందడిగా గడిపారు. మరోవైపు జీవితంలో స్దిరసపడిన పూర్వ విద్యార్దులను ఉపాద్యాయులు అభినందించారరు.

## జీనోమ్‌వ్యాలీ సిఐ గురవయ్యకు సన్మానం

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త :** తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పోలీస్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా గురువయ్య బాధ్యతలు చేపట్టటంతో శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు ఘనంగా సన్మానించారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జోనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్‌లో నూతన సిఐ గురువయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవలనే జీనోమ్‌వ్యాలీ సిఐగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డి బదిలీ కావటంతో ఆయన స్థానంలో నూతన సిఐగా గురువయ్య విచ్చేశారు. సామాన్య ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఐని కోరటం జరిగిందని, శాంతి భద్రతల విషయంలో వెంటనే తగు చర్యలు ఉంటాయని సిఐ గురువయ్య స్పష్టం చేసినట్లు ఆయన వివరించారు. జోనోమ్‌వ్యాలీ బయోటెక్ పార్కులు, పారిశ్రామిక వాడ, తుర్కపల్లి, లాల్‌గడిమలక్‌పేట్, కొల్తూర్ గ్రామాలు ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సంగతి తెలిసిందే. జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా గురువయ్య బాధ్యతలు చేపట్టటంతో ఆయనతో పాటు పలువురు కలిసి స్వాగతించటం జరిగింది.



## నేడు గోదారంగమన్నార్‌స్వామి కళ్యాణోత్సవం

**ఘట్‌కేసర్, జూలై 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఆదివారం నిత్యవిధి, అశ్వవాహన సేవ, సాయంత్రం గజవాహన సేవ ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్తలు వేదమంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాలతో ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊంరేగించారు. సోమవారం ఉదయం గరుడసేవ, గోదాదేవి తిరునక్షత్రం, సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ధర్మకర్తలు తెలిపారు. కళ్యాణోత్సవానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు విచ్చేస్తున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



గజవాహనసేవ నిర్వహిస్తున్న ధర్మకర్తలు

# మొక్కు'బడే'నా?



వర్షం కురుస్తుండటంతో నీరు కింద పడకుండా అడ్డుపెట్టిన బక్కినలు

### సమస్యల చట్రంలో సర్కారు స్కూళ్లు
### కనీస వసతులు లేక చట్టుబండలవుతున్న చదువులు
### పెచ్చులూడిపడుతున్న భవనం పై కప్పులు
### శిథిలావస్థలో మరుగుదొడ్లు
### నీరుగారుతున్న పాలకుల హామీలు



శ్రీనివాసుల గూడ పాఠశాలలో పెచ్చులూడిన తరగది శ్లాబు



బండ కుంట తండాలో మూత్రశాలల దుస్థితి

**నందిగామ, జూలై 27 ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని ఆయా గ్రామంలో ఉన్న పాఠశాల దుస్థితి అధ్వానంగా మారింది. మండలంలోని శ్రీనివాసుల గూడ మండల పరిషత్ పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. తరగతి గదుల స్లాబ్ సిమెంట్ పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలి భయానకంగా మారింది. ఒక్కోసారి సిమెంట్ పెచ్చులు ఊడి పడడంతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఇదిలా ఉంటే భారీ వాన పడితే పాఠశాల కొరవడంతో క్రింద బకెట్లు, డబ్బాలు పెట్టుకొని నీటిని ఒడిసి పట్టుకుంటున్నారు. నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బండకుంట తండాలో ఉన్న పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మించలేదు. పాఠశాలలోఎలుకలు, పందికొక్కులు రాజ్యమేలుతున్నాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించే ఆయా లేకపోవడంతో ఉపాధ్యాయురాలే అన్నం వండుకొని తెచ్చే దుస్థితి ఏర్పడింది. గతంలో నిర్మించిన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఆచరణ లేక శిథిలావస్థకు చేరుకొని అధ్వానంగా తయారై నరకం అనుభవిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేక ప్రైవేటు పాఠశాలల మొగ్గు చూపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సప్పగూడలో పాఠశాల పక్కన పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో, ఆవరణలోకి విష పురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు.

ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన సర్కార్ బడుల సమస్యలు తీరడం లేదని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ఎమ్మెల్యే గారు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పునరుద్ధరించాలని గోడు వెల్లబోసుకుంటున్నారు.

..సమస్యలను జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం..

నందిగామ మండలంలో ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్సీ బిల్డింగ్ నిర్మాణం అర్ధాంతరంగా పనులు ఆగిపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎంఈఓ చెప్పుకొచ్చారు.



కూలిన జడ్‌పిహెచ్ పాఠశాల ప్రహరి గోడ

**పెద్దేముల్, జులై 27, ప్రభాతవార్త:** జడ్‌పిహెచ్ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షల రూపాయిలు వెచ్చిస్తున్న సంబందిత అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్షంతో నీరుగారిపోతున్నాయి. అందుకు ఉదహారణగా పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 6 నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతున్న ఈ పాఠశాలలో 375 విద్యార్థులకు 18 మంది ఉపాధ్యాయులు విద్యాభోధనలు భోదిస్తున్నారు. తాండూరు - హైద్రాబాద్ ప్రధాన మార్గములో ఉన్న ఈ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో సమస్యలు తాండవం చేస్తున్నాయి.

**పశువుల దొడ్డిగా మారిన ప్రాంగణం**

ప్రధానంగా విద్యార్థులకు తాగునీరు కోసం మిషన్ భగిరథ నీరు సక్రమంగా రావడంలేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొంటున్నారు. తాగునీటి కోసం బోరు మోటారు ఉన్న అట్టి నీళ్ళు మంచిగా ఉండటంలేదని వాపోతున్నారు. పాఠశాల ప్రహరి గోడ కూలిపోవడంతో కుక్కలు, పందులు, పశువులు స్వైరవీహారం చేస్తున్నాయి. అంతేగాకుండా రాత్రి వేళలో దూమపాన, మద్యపాన ప్రియులకు నిలయంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు కూడా పాఠశాల ఆవరణలో నిలవడంతో దోమలు, ఈగలు రోతపుట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**నిధులు మంజూరైనా నిర్లక్ష్యమేనా?**

సుమారు ఏడాదిన్నర క్రితం టాయిలెట్ల నిర్మాణం కోసం రూ. 7,65 లక్షలు మంజూరు చేసారు. అందులో మొదట విడతగా రూ. 2,80 లక్షల వరకు బిల్లులు డ్రా చేసుకున్నారు. సగం వరకు నిర్మాణ పనులు చేసి కాంట్రాక్టరు అసంపూర్తిగా వదిలేసారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.



అసంపూర్తిగా టాయిలెట్లు




**మహిళా టీచర్ల అవస్థ వర్ణనాతీతం**

ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవి ఎప్పుడో పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని పలువురు మండిపడుతున్నారు. సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్కావెంజర్స్ లేక పాఠశాలలో ఎక్కడ చూసిన చెత్తచెదారంతో దర్శనమిస్తున్నాయి. అంతేగాకుండా మద్యాహ్న భోజన నిర్వహకులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.